# శంకర్ పల్లి పట్టణంలో బీసీ జస్టిస్ బందుకు అన్ని పార్టీల సంపూర్ణ మద్దతు



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**శంకర్ పల్లి పట్టణంలో శనివారం జరిగిన బీసీ జస్టిస్ బందుకు మండలంలోని కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీలు మద్దతు ఇచ్చాయి. బంద్ సందర్భంగా పట్టణంలో పాక్షికంగా వ్యాపారం మూతపడ్డాయి. అన్ని పార్టీల నాయకులు పట్టణంలో ర్యాలీలు, రాస్తారోకో నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం కు పైగా బీసీ జనాభా ఉన్నందున బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద అన్ని పార్టీల నాయకులు 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్దన్ రెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు లీలావతి బయన్న, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు గౌడ్, మాజీ ఎంపీపీలు బీర్ల నరసింహ, మాల చిన్న నరసింహులు, మాజీ బిజెపి బి రాష్ట్ర కౌన్సిల్ నాయకులు ఎల్. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. రాములు గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవుకన్న, టిఆర్ఎస్ నాయకులు మన్నే లింగం ముదిరాజ్, మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుల మన్నే వెంకటేష్, శంకర్ పల్లి పిఎసిఎస్ చైర్మన్ బద్దం శశిధర్ రెడ్డి, అడ్వకేట్ ఉపేందర్ రెడ్డి, స్థానిక సేవ ఫౌండేషన్ స్థానిక సేవ ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్. నరేష్ కుమార్, అన్ని పార్టీల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మంబాపూర్ గ్రామ మహిళా సంఘం తరపున చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి సన్మానం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని మంబాపూర్ గ్రామ అంబేద్కర్ మహిళా సంఘం సభ్యులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి మా గ్రామ ప్రజల అభ్యున్నతికి, సామాజిక కార్యక్రమాల పురోగతికి ఎల్లప్పుడూ ముందుండి సేవలు అందిస్తున్నారని, విద్య, ఆరోగ్యం, సేవా కార్యక్రమాల్లో గ్రామానికి ఎన్నో విధాలుగా సహకారం అందిస్తున్నందుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నా మాగంటిని మరువద్ద కాంగ్రెస్ అంటేనే నయవంచన

**అమీర్‌పేట్, :** అసెంబ్లీ ఎన్నికల్లో సాధ్యంకాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సహా కీలకమైన హామీలేవీ ఆచరణ దిశగా అడుగులు పడలేని స్థితి నెలకొందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధివీధికి వస్తున్న కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని శుక్రవారం ఆమె ఓటర్లకు పిలపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డిలతో కలిసి ఎర్రగడ్డలోని రాజీవ్‌నగర్, నందానగర్, వెంకటేశ్వరకాలనీ, కళ్యాణ్‌నగర్, ఎర్రగడ్డ, గోకుల్ థియేటర్ పరిసరాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపుఖాయమన్నారు.కుంటుబడిన రాష్ట్ర అభివృద్ధిమణికొండ: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. ప్రతిష్టాత్మకమైన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపుకోసం మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి ప్రచారంలో పాల్గొన్నారు. శుక్రవారం షేక్‌పేట్ డివిజన్ కూడలిలోని కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు నిర్వహించి ప్రచార సరళిని మొదలుపెట్టిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలెవరు కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో లేరన్నారుబీఆర్ఎస్‌లోనే మైనార్టీలకు పెద్దపీటతెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మాత్రమే మైనార్టీల ప్రయోజనాలకు పెద్దపీట వేశారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీహరి ముదిరాజ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో మైనార్టీ సోదరులను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగానే పరిగణసోందని, గత దశాబ్ద కాలంలో మైనార్టీ జీవన స్థితిగతులను మెరుగుపర్చేందుకు వీలుగా మైనార్టీ పిల్లల కోసం రెసిడెన్షియల్ స్కూళ్లు, యువతీ యువకుల కోసం స్వయం పెద్దపీట వేశారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీహరి ముదిరాజ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో మైనార్టీ సోదరులను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకుఉపాధి అవకాశాలు, రంజాన్ పండుగకు దుస్తులు, సామూహిక విం దులు నిర్వహించింది కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు.కాంగ్రెస్ తప్పుడు విధానాలే బీఆర్ఎస్ గెలుపునకు నాందిబాలానగర్ : కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు విధానాలే బీఆర్ఎస్ గెలుపునకు నాంది పలుకుతుందని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జి, కూకట్‌పల్లి ఎమ్మె ల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ఐదు బూత్‌ల నాయకులు మైనార్టీలతో కలిసి మసీద్‌ల వద్ద ప్రచారం చేశారు. ఎర్రగడ్డ, బాలానగర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాగంటి సునీత గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. పెద్దపీట వేశారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీహరి ముదిరాజ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో జరిగిన అభివృద్ధి.. ప్రస్తుత అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.కేపీహెచ్‌బీ కాలనీ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపుకోసం కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డితో కలిసి ఎర్రగడ్డ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. అభివృద్ధిని కొనసాగించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థినే గెలిపించుకోవాలని కార్పొరేటర్ ఓటర్లను కోరారు. మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు జూబ్లీహిల్స్ ఎన్నికే నాంది కాబోతుందన్నారు.

# ఒకరి దానంబి మరొకరి ప్రాణం

**- రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి**

**- జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేశం**

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
పోలీస్ అమలవీరుల దినోత్సవం సందర్భంగా మానవతా భావాన్ని ప్రతిబింబిస్తూ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడే లక్ష్యంతో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి గుర్తింపుగా సర్టిఫికెట్లు , రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా హెల్మెట్లు అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 400 మంది జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కాలనీలు, బస్తీలు, అలాగే పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల ఉద్యోగులు చేస్తున్న వారు పాల్గొని రక్తదానం చేశారు. రక్త దాతలను బాలానగర్ ఏ సీపీ నరేష్ రెడ్డి, సీఐ గడ్డం మల్లేష్ అభినందించడంతో పాటు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. మూడేళ్ల చిన్నారి ప్రాణాలను కాపాడిన జీడిమెట్ల పోలీసుల మహా రక్తదాన శిబిరం సిఐ గడ్డం మల్లేశంలి ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేశ్ మాట్లాడుతూ, “ఈ శిబిరం మూడు ఏళ్ల చిన్నారి ప్రాణాలను కాపాడేలా చేసిందన్నారు. సుచిత్ర లోని రష్య ఆసుపత్రిలో ఆ




చిన్నారికి తక్షణం అవసరమైన నెగటివ్ బ్లడ్ అందించబడింది,” అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కార్య దీక్ష, టెక్నికల్ ఆఫీసర్ బిడుగు శేఖర్, ఎస్సైలు నాయుడు, సత్యనారాయణ, శ్యాంబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్, ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ, శైలేష్ గుప్తా, సికిల్ సెల్ సొసైటీ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని రక్తదాన కార్యానికి మద్దతు ఇచ్చారు. జీడిమెట్ల పోలీసులు, వందలాది స్వచ్ఛంద రక్తదాతలతో కలిసి, మానవత సేవలో అద్భుతమైన ఉదాహరణ నిలిపారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐలు,కానిస్టేబుళ్లు,ఇతర సిబ్బంది కూడా రక్తదానంలో పాల్గొన్నారు.







# రాష్ట్ర బీసీ బంద్ కు మద్దతిచ్చినా సగర సంఘం

**- 42 శాతం రిజర్వేషన్లు బీసీ ల హక్కూ**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సాగర్**

**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బిసి హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తం గా జరుగుతున్న బిసి బంద్‌కు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో సగర సంఘం భారీ మద్దతు తెలిపింది. నాగారం, ఈసీఐఎల్, కుషాయిగూడ డిపో, నేరేడ్మెట్ ప్రధాన కూడలుల వద్ద శనివారం ఉదయం నుంచే సంఘ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరి బంద్ విజయవంతం చేశారు. సగర సంఘం నాయకులు చేతబట్టిన ప్లకార్డులు, నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది.ఈ సందర్భంగా సగర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సాగర్ మాట్లాడుతూ,“రాష్ట్రంలోని బిసి వర్గాలు చాలా కాలంగా 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నాయి. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నిర్లక్ష్యం చేస్తూ ఎన్నికలకు వెళ్లాలని ప్రయత్నిస్తే మేము ఊరుకోము. బిసి రిజర్వేషన్లను అమలు చేయకపోతే ఎన్నికలను అడ్డుకుంటాం” అని హెచ్చరించారు.“బిసి వర్గాలు ఈ రాష్ట్ర నిర్మాణంలో, అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. అయితే వారిని అధికారంలో భాగస్వామ్యం చేయడంలో ఎప్పుడూ వెనుకబడి ఉన్నారు. ఇకపై తగిన గౌరవం రాకుండా మేము మౌనంగా ఉండము” అని స్పష్టం చేశారు.జిల్లా నాయకుల సమగ్ర భాగస్వామ్యంఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి. నరసింహ సాగర, గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగారం అధ్యక్షులు క్యాసాని రాజు సగర, ప్రధాన కార్యదర్శి చెన్నయ్య



సగర, మల్కాజ్గిరి సగర సంఘం అధ్యక్షులు కృష్ణ సగర, చందు సగర, సురేష్ సగర, భారత్ నగర్ సగర సంఘం నాయకులు ఈ. ఆంజనేయులు సగర, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి సగర, ఉపాధ్యక్షులు బాలరాజ్ సగర, లక్ష్మణ్ సగర, నాగారం సగర సంఘం నాయకులు శేఖర్ సగర, రాము సగర, వెంకటేష్ సగర తదితరులు పాల్గొన్నారు.అందరూ బిసి రిజర్వేషన్ల అమలుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ నినాదాలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శాంతియుతంగా బంద్‌ను నిర్వహించారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని నిర్ణయం సమావేశం ముగిసిన అనంతరం, సగర సంఘం నాయకులు భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం త్వరగా స్పందించకపోతే, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు,కలెక్టరేట్ ముట్టడులు, రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.సగర సంఘం నాయకులు అన్ని బిసి సంఘాలను ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# కార్యకర్తల అభిప్రాయం మేరకే కాంగ్రెస్ నాయకుల నియామకం

**- ఏఐసీసీ అబ్సర్వర్ డా. అంజలి నింబాల్కర్**

**కప్రా మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కార్యకర్తల అభిప్రాయం మేరకే పార్టీ నాయకుల నియామకం జరుగుతుందని ఏఐసీసీ అబ్బర్వర్ డా. అంజలి నింబాల్కర్ పేర్కొన్నారు. పార్టీ అగ్రనేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీల ఆలోచన మేరకు ప్రజాస్వామ్య బద్ధంగా నాయకత్వ నియామకం జరుగుతుందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడి నియామకం కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఉప్పల్‌లోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశానికి ఏఐసీసీ అబ్బర్వర్ డా. అంజలి నింబాల్కర్ విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్ స్థాయి నుంచి పై వరకు అందరి అభిప్రాయాలకు తీసుకున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ,ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి,డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,ఎస్ సి సెల్,ఓ బి సి సెల్ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.






# సైబర్ సెక్యూరిటీ అవగాహన కోసం ఐసిఎఫ్ఏఐ టెక్ లో సైబర్ హెలిక్స్ - హ్యాక్ ! ఏవాల్వ్ ! సెక్యూర్ వన్ డే నిర్వహణ



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** హైదరాబాద్ ఐబీఎస్ లో అక్టోబర్ 17 2025 ఐసిఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (డి ఎండ్ టు బి యూనివర్సిటీ) పరిధిలోని ఐసిఎఫ్ఏఐ టెక్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీకి చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ‘సైబర్ హెలిక్స్ హాట్ , సెక్యూర్’ పేరుతో ఒక రోజు హెత్తన్ నిర్వహించబడింది ఈ కార్యక్రమం విద్యార్థులో సైబర్ సెక్యూరిటీ మరియు ఎథికల్ హాకింగ్ పై అవగాహన పెంచడం నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ హ్యాకేతన్ను ఐసిఎఫ్ఏఐ టెక్ డైరెక్టర్ ప్రొఫెసర్ కే.ఎల్.నారాయణ ప్రారంభించి సైబర్ సెక్యూరిటీ నిపుణులపై పెరుగుతున్న గ్లోబల్ డిమాండ్ ను ప్రస్తావించారు.విద్యార్థులు బాధ్యతాయుతంగా సృజనాత్మక ఆవిష్కరణలు చేయాలని సురక్షితమైన డిజిటల్ ప్రపంచం నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. సింపుల్ వర్స్ గ్లోబల్ లీడ్ కె.ప్రభాకర్ రెడ్డి ప్రస్తుత సైబర్ ముప్పు పరిస్థితులు మరియు పరిశ్రమ అవసరాలపై విలువైన విశ్లేషణలు అందించారు. టాటా కన్సలేషన్ సర్వీస్ సైబర్ సెక్యూరిటీ లీడర్ వెంకట సాయి సాగర్ కూడా పాల్గొని, నిరంతర అధ్యయనం మరియు ప్రాక్టికల్




అనుభవం సైబర్ సెక్యూరిటీలో ఎంత ముఖ్యము వివరించారు. హ్యాకేతన్ను విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ రంగంలో ఉన్న వాస్తవ సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను ప్రదర్శించారు ఎథికల్ హ్యాకింగ్ పద్ధతులు డిజిటల్ ఫోరెన్సిక్ మరియు సైబర్ సెక్యూరిటీ ప్రివేషన్ స్ట్రాటజీలపై చర్చలు జరగడం ద్వారా విద్యార్థులకు సమృద్ధమైన అనుభవాన్ని అందించింది. డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎల్ నారాయణ విభాగాధిపతి డాక్టర్ పి రోహిణి మరియు ఈవెంట్ కోఆర్డినేటర్ వరప్రసాద్ రావు విజేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ పాల్గొన్న విద్యార్థుల సృజనాత్మకతను జట్టు భావనను మరియు సాంకేతికత ప్రతిభను అందించారు. సైబర్ హెలిక్స్ 2025 విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీలో తాజా దోరణలను అన్వేషించేందుకు ఆవిష్కరణత్మక ఆలోచనలు అభివృద్ధి చేసేందుకు మరియు డిజిటల్ యుగానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందేందుకు అద్భుతమైన వేదికగా నిలిచింది

